
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్   మంగళవారం   06-01-2026   సంపుటి : 1   సంచిక : 117   ఎడిటర్ : కుమార్   పేజీలు : 4   వెల రు : 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

## నూతన క్యాలెండరు ను ఆవిష్కరించిన జడ్ పీ టీ సీ. మడతల





**కనిగిరి : ప్రజలకు చేరువ**

ప్రజలకి చేరువ నూతన క్యాలెండరును కనిగిరి మండలం జిల్లాపరిషత్ టేరిటోరియల్ కౌన్సిలర్ మడతల కస్తూరి రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. డిగ్రీ కాలేజీ సమీపంలో వున్న యమ్ కే ఆర్ పైప్స్ కంపెనీలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్ పీ టీ సీ మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా సమాచారం వెలికి తీయడంలో ప్రజలకు చేరువ పత్రిక ఘనణీయం అని చెప్పవచ్చునన్నారు. అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంభందించి ప్రజలకు చేరువ పేపర్ న్యూస్ ను త్వరిత గతిన వార్తలు అందిండంలో ముందం జలో ఉన్నట్లు చెప్పవచ్చును. 7వ వార్డ్ కౌన్సిలర్ తమ్మనేని సుజాత మాట్లాడుతూ మీడియా అనేది ఈ కంప్యూటర్ రంగంలో మంచి విశిష్టత సాధించిందన్నారు. గతంలో పేపర్ ద్వారా వార్తలు తెలియాలంటే కనీసం రెండు రోజుల వ్యవది పట్టేది. కేవలం ఆకాశవాని రేడియో ద్వారా వార్తలు వినడం జరుగును. నేటి పరిస్థితుల్లో ఇతర దేశాలకు సంబంధించిన వార్తలు కూడా టే లి విసన్ ద్వారా నేటి ప్రజానీకం తిలకించ డం జరుగుచున్నది. ఈ సమావేశం లో కనిగిరి రైతు విభాగం అధ్యక్షులు శ్రీహరిరెడ్డి, నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి నియోజకవర్గ రైతు అధ్యక్షులు పోలక సిద్ధారెడ్డి కోటిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు : ప్రజలకు చేరువ**

ప్రజలకు చేరువ నూతన క్యాలెండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విలేకరులు చేతుల మీదగా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా సమాచారం వెలికి తీయడంలో ప్రజలకు చేరువ తెలుగు దినపత్రిక గణనీయమని చెప్పవచ్చని ఆయన అన్నారు.

## గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం

**- ఉపాధి హామీ పనుల్లో జరిగే మార్పులు స్వాగతించాలి**







**మర్రిపూడి : ప్రజలకి చేరువ**

మండలంలోని తంగెళ్ల గ్రామపంచాయతీ సచివాలయ ఆవరణంలో జరిగిన గ్రామసభలో కందుకూరు డివిజన్ డి ఎల్ పి ఓ ఖ. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులు ప్రజలకు మేలు చేస్తాయని తెలియపరుస్తూ ఉపాధి హామీ పథకం లో జరిగే మార్పులను స్వాగతించాలని ప్రజలకు సూచించారు. *VB G RAM G* గా ఉపాధి హామీ పథకాన్ని మరియు చట్టాన్ని మార్చడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు. ఈ చట్టం ప్రకారం ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. గతంలో ఒక కుటుంబానికి 100 రోజులు మాత్రమే పని చేసుకోవడానికి అవకాశం ఉండేదని ఈ చట్టం ప్రకారం 125 రోజుల వరకు పనిచేసుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ సమయానికి స్వచ్ఛ తంగేళ్ల గ్రామాన్ని నిర్మించే విధంగా గ్రామస్తులందరూ సహకరించాలని తద్వారా గ్రామాలలో దోమలు ఈగలు లేకుండా పోతాయని, అనారోగ్యాల పాలు ప్రజలు పడకుండా ఉంటారని గ్రామసభలో గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో MPDO SK. నాగూర్ వలి, APO G. రాంబాబు, గ్రామ సర్పంచ్ గొబ్బూరి సరస్వతి, విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుబ్బారావు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ దీ. నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ ఖ. అచ్చిరెడ్డి, భాస్కర్ రావు, ప్రసాదు, విజయరామరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాంఘిక సంక్షమ బాలుర హాస్టల్ ను తనిఖీ చేసిన జిల్లా సాంఘిక సంక్షమ అధికారి ఎన్.లక్ష్మనాయక్



**మార్కాపురం జిల్లా : ప్రజలకి చేరువ**

సోమవారం రాత్రి పెద్దారవీడు మండలం వైడీపాడులోని ప్రభుత్వ సాంఘిక సంక్షమ బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన : వన్ ఆఫీసర్ - వన్ ఇన్స్టిట్యూట్ : కార్యక్రమంలో భాగంగా ఈ హాస్టలును సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లోని సౌకర్యాలపై ఆరా తీశారు. హాస్టల్లో మొత్తం 120 / 120 విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. హాస్టల్లోని సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందుతుండటంపై లక్ష్మనాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పొన్నలూరు ఎస్సైని కలిసిన వైసిపి ఆర్టిఐ వింగ్ కార్యదర్శి

**పొన్నలూరు : ప్రజలకి చేరువ**

మండలంలోని పొన్నలూరు స్టేషన్లకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సత్యనారాయణ ను సోమవారం వైఎస్ఆర్సిపి ఆర్టిఐ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మండలంలోని కొన్ని విషయాలపై ఆయనతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ రింగ్ కార్యదర్శి మాట్లాడుతూ పోలీసులకు ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.



# స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామం జల సురక్ష గ్రామసభలు





**పొన్నలూరు : ప్రజలకి చేరువ**


రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొన్నలూరు మండలం లోని భోగనంపాడు గ్రామపంచాయతీ సచివాలయం నందుc స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామంc, cజల సురక్షc,c ఉపాధి హామీ చట్టం 2025(VB-G-RAM-G) పై ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ బడుగు. సత్యకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివిజినల్ పంచాయతీ అధికారి , కందుకూరు _. కృష్ణ మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ౄ. సుజాత పాల్గొనినారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు లో భాగంగా స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభ ను ఉద్దేసించి ఋూూ, కందుకూరు _.కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలలు పరిశుభ్రత, పాటించాలని, ఎక్కడ చెత్తకుప్పలు లేకుండా, వీధులు శుభ్రపరచాలని కేంద్రం వర్కింగ్ లో ఉండాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాంజీ గ్రామ సభలో, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుచూ , ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 125 పని దినాలు కల్పించబడతాయని, ఇప్పటికే గుర్తించిన పనులు రాబోయే రోజులలో గ్రామంలో జరగాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి వెళ్లాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పంచాయతీ అధికారి క్రిష్ణా మోహన్ ,శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారుణతీౄ.సుజాత డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఖ. సుబ్రహ్మణ్యం రవి రెడ్డి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# తొలి విమానం రాకతో ప్రజల్లో ఉత్సాహం: వెన్నా శ్రీరామమూర్తి



విశాఖపట్నం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి తొలి విమానం విజయవంతంగా రావడంతో విశాఖ ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాల ఫలితంగానే ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోందన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చూపుతున్న చొరవతో విమానాశ్రయ నిర్మాణ పనులు తుది దశకు చేరుకుంటున్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది జూన్ లేదా జూలై నెల నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రెగ్యులర్ విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశముందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చరిత్రాత్మక ప్రగతికి మార్గదర్శకత్వం వహించిన ప్రధాని నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రిపుల్ సెంచరీ కొట్టింది.. కోడి మాంసం కేజీ రూ.300



కోడి మాంసం ధర కొండెక్కింది. నూతన సంవత్సరం ఆరంభంలోనే ట్రిపుల్ సెంచరీ కొట్టింది. మూడు నెలలుగా రూ.260 వద్ద కొనసాగుతున్న ధర రెండు వారాల వ్యవధిలోనే రూ.300కి చేరింది. ఇప్పటికే గుడ్డు ధర చూసి గుడ్లుతేలేస్తుండగా.. పెరిగిన మాంసం ధరతో కళు తిరుగుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ప్రస్తుతం బ్రాయిలర్ మాంసం కేజీ రూ.300కు చేరింది. లైవ్ కోడి రూ.170కు పెరిగింది. ఫారం కోడి మాంసం కేజీ రూ.180, బండ కోడి మాంసం రూ.280గా ఉంది. జిల్లాలో 450 వరకు పౌల్ట్రీలు ఉన్నాయి. వీటి ద్వారా 20 లక్షల వరకు కోళ్లు ఉత్పత్తి అవుతున్నాయి. స్థానిక మార్కెట్‌తోపాటు పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. నాలుగైదు నెలలుగా కోడి మాంసం ధర తగ్గుతూ, పెరుగుతూ వస్తున్నా ఈ స్థాయిలో పెరగలేదు. ఏడాది కిందట బర్డ్‌ఫ్లూ కారణంగా ప్రతికూల పరిస్థితులతో కొనుగోళ్లు తగ్గి ధరలు భారీగా పడిపోయాయి. ప్రభుత్వ సహకారంతో పౌల్ట్రీ యాజమాన్యాలు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ వచ్చాయి. తద్వారా మాంసం ధర గరిష్ఠంగా గతేడాది మొత్తం మీద రూ.285 దాటలేదు. డిసెంబరు 21న కేజీ మాంసం రూ.240 ఉండగా, తర్వాత వారం రోజులకే రూ.30 పెరిగింది. గతేడాది ముగింపునకు గరిష్ఠ ధర రూ.280గా ఉంది.

# అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

**లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్_. సీతారామారావు**



**ప్రజలకి చేరువ**

అంధుల కోసం అక్షరాల ద్వారా వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిలీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ _. సీతారామారావు అన్నారు. జనవరి 4న లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రెయిలీ లిపిని ఆవిష్కరించిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. బ్రెయిలీ లిపి ఆవిష్కరణ వల్ల ప్రపంచవ్యాప్తంగా అంధులు మెరుగైన జీవితం గడుపుతున్నారని, చదవడం, రాయడం వంటి అవకాశాలు విస్తృతంగా లభించాయని పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ చిన్నతనంలో ఎదుర్కొన్న ఇబ్బందులే అతడిని బ్రెయిలీ లిపి ఆవిష్కరణ వైపు నడిపించాయని, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 175 ఏళ్ల క్రితమే అంధ సమాజం కోసం ముందుచూపుతో ఆలోచించిన మహానుభావుడు బ్రెయిలీ అని ప్రశంసించారు. అంధులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ అంధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్, డి.ఐ.ఈ.ఓ భాను నాయక్, డి.టి.డి.ఓ శంకర్, ఈ.డి.ఎస్.సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, డి.బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ టి. నర్సింహులు, జిల్లాలోని అంధులు, అంధుల సంఘాల ప్రతినిధులు _. శ్రీనివాస్, సి.హెచ్. సోమయ్య, రవీందర్, వెంకటయ్య, ప్రభుత్వ అంధ దివ్యాంగ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి గ్రీవెన్స్ డే..

**– ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ..**
**– ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయండి.., బాధితులకు భరోసా కల్పించండి..**
**– ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా పలు సూచనలు..**
**– జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..**

**ప్రజలకి చేరువ**

జనవరి ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రాజావాణి కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యను విని, సమస్యకు కారణమవుతున్న అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ ఎస్.హెచ్.ఓలకు సూచించడం జరిగింది.



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం కానప్పుడు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా సమీక్షస్తూ, వాటి పురోగతిని పర్యవేక్షస్తూ, త్వరిత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# బోరంచ గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి తీర్మానం

**ప్రజలకి చేరువ**

నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి. సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప



తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన గ్రామ మహిళా సమాఖ్య భవనాలపై చర్చించారు. బోరంచ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి సంబంధించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్ చేతుల మీదుగా గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాయమ్మకు, సభ్యురాలు రుక్మిణికి, వీఓఏకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, "మహిళా సమాఖ్య భవనం గ్రామ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి అందరం కలిసి పనిచేయాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహనే లక్ష్యం

**– సూర్యాపేటలో న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో చట్టపరమైన అవగాహన కార్యక్రమం, రోడ్డు భద్రతా ర్యాలీ**

**ప్రజలకి చేరువ**

జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ చైర్మన్ పి. లక్ష్మి శారద గారి ఆదేశాల మేరకు, న్యాయ సేవల అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఫర్వీన్ కౌసర్ గారి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ, సురక్ష అభియాన్ / రహస్య భద్రత అభియాన్ కింద జనవరి 05, 2026న సూర్యాపేట కోర్టు ఆవరణ ముందు చట్టపరమైన అవగాహన కార్యక్రమం మరియు రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి/న్యాయ సేవల అధికార సంస్థ కార్యదర్శి ఫర్వీన్ కౌసర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, మొదటి అదనపు జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం. మమతా గారు పాల్గొన్నారు. కోర్టు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పేరా లీగల్ వాలంటీర్లు, ట్రాఫిక్ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది కలిసి రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఫర్వీన్ కౌసర్ గారు కూడలిలో అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. మద్యం సేవించి వాహనం




నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ / చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సుంకరబోయిన రాజు, డి.ఎల్.ఎస్.ఎ నామినేటెడ్ మెంబర్స్ గుంటూరు మధు, అల్లమనేని వెంకటేశ్వరరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణఉవిద్యతోనే సామాజిక సాధికారత

**'బేటీ బచావోఉబేటీ పడావో' అవగాహన కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య**

**ప్రజలకి చేరువ**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం నిర్వహించిన 'బేటీ బచావో ఉ బేటీ పడావో' అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ, సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న



వివక్షను పూర్తిగా తొలగించి, వారికి నాణ్యమైన విద్య అందించడం ద్వారానే నిజమైన సామాజిక సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లలను రక్షించడం (బేటీ బచావో), వారికి విద్య అందించడం (బేటీ పడావో) ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్యే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు వినోద్, భవ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి దేవస్థానంలో అవినీతి ఉ సంక్రాంతి తర్వాత పేర్లు వెల్లడి చేస్తా: చింతామోహన్ హెచ్చరిక

ప్రజలకి చేరువ

శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చింతామోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి మండలంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయాల్సిన బెల్ పరిశ్రమ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అలాగే దుగ్గరాజు పట్నం ఓడరేవుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి రాయలసీమ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న మైక్రోసాఫ్ట్ సంస్థను



రాయలసీమలోని ఏదైనా ఒక నియోజకవర్గంలో ఏర్పాటు చేసి నిరుద్యోగుల కన్నీళ్లు తుడిచే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరిందని ఆరోపించిన చింతామోహన్, ప్రత్యేకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. సామాన్య ప్రజలు ఏ పని కోసం కార్యాలయాలకు వెళ్లినా రెవెన్యూ అధికారులు డబ్బులు ఆశిస్తున్నారని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని, అవినీతిపరులపై త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుళ్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తి దేవస్థానంలో కూడా అవినీతితో కూడిన పాలన కొనసాగుతోందని, కొంతమంది శ్రీకాళహస్తీశ్వరుని సొమ్మును స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారు ఈ విధానాన్ని మానుకోకపోతే సంక్రాంతి అనంతరం మరోసారి విలేకరుల సమావేశం నిర్వహించి, దేవస్థాన నిధులు దుర్వినియోగం చేస్తున్న వారి పేర్లను బహిర్గతం చేస్తానని చింతామోహన్ హెచ్చరించారు

# బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా కంటు సాయి..

ప్రజలకి చేరువ

క్రోసూరు గ్రామానికి చెందిన కంటు సాయిని బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగాఎంపికయ్యారు. పల్నాడు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య చేతుల మీదుగా నియమక పత్రం ను నర్సాపేటలోని జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని కంటు సాయి తెలిపారు.



ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన పల్నాడు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య, క్రోసూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ విధివిధానాలను అనుసరిస్తూ, కార్యాకర్తలకు అందుబాటులో ఉంటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కంటు సాయి తెలిపారు.

# పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో గురజాల డిఎస్పి జగదీష్ మీడియా సమావేశం ఏర్పాటు

### - గంజాయి ముఠాను అదుపులోనికి తీసుకున్నట్లు వెల్లడించిన డీఎస్పీ

ప్రజలకి చేరువ

పిడుగురాళ్ల పట్టణంలో గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 5 గురు పురుషులు ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలియజేస్తూ, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా గంజాయి అమ్ముతున్న ముఠా నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి 5, కిలోల 400 గ్రాములు



గంజాయ్ ఇవ్వటానికి వినియోగిస్తున్న స్కూటీని 7, మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముఠాలో 6 గురు పిడుగురాళ్ల చెందినవారుగా , ఒకతను రాజుపాలెం మండలం కొండముడు గ్రామానికి చెందినవాడు గా గుర్తించారు. పరారీలో ఉన్న ముద్దాయి లు పిడుగురాళ్ల దాచపల్లికి చెందినవారు గుర్తించమన్నారు. పరారీలో ఉన్న ఇద్దరు అబ్బాయిలు కూడా విశాఖపట్నం ఒరిస్సాలో గంజాయిని ఒక కేజీ 5000 రూపాయలు కొనుక్కునే దానిపైన పట్టుబడిన వాళ్లకు మీరు 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న ప్యాట్ కవర్లలో పెట్టి ఒక్కొక్కటి 10 గ్రాముల చొప్పున 300 రూపాయల అమ్ముతున్నారని అన్నారు. నిందితులలో పూర్వ నేరచరిత్ర కలిగిఉన్నారని కొందరిపై ఇప్పటికే గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. వినియోగదారులపై సమగ్రత కొనసాగుతుందని అవసరమైతే అదనపు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పిడుగురాళ్ల సిఐ వెంకటరావు, ఎస్సై నాగరాజు నుడిఎస్పి జగదీష్ అభినందించారు. ఈ సమావేశంలో సిఐ వెంకటరావు ఎస్ఐ నాగరాజు ఎస్సై మోహన్ పోలీసుబ్బంది పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు బకాయి వేతనాలు పిఎఫ్ వెంటనే చెల్లించాలి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట డిమాండ్.

ప్రజలకి చేరువ



సత్తనపల్లి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సర్వసభ్య సమావేశం ఈరోజు జరిగింది. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్ రావు పాల్గొని మాట్లాడుతూఆసుపత్రిలో పనిచేస్తున్న పేద పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారు. కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురయింది. ఇందుకు ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్య నిధి చట్ట ప్రకారం కార్మికులకు పీఎఫ్ చెల్లించకుండా అన్యాయం చేశారు. అన్నారు. ఈ సమావేశం లో రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్నమ్మ,భారతి. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నారాయణ పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

ప్రజలకి చేరువ

కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాసా ప్రాజెక్ట్‌కు గతంలో శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులకు నారాయణ పాఠశాల ఆ+వీ శ్రీనివాసులు మరియు స్థానిక పీఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లోకేష్ రెడ్డి నాసా కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ, భవిష్యత్తులో అంతరిక్షంలో నివసించే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన పరిస్థితులపై విద్యార్థులు ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా డాక్టర్ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ, శాస్త్రసాంకేతిక రంగంలో థమస్ ఎడిసన్ చేసిన సేవలను గుర్తు చేస్తూ, నిరంతర పరిశోధనతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఐ కిరణ్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, డీన్ కేదర్, నాసా ఇన్‌చార్జ్ పావని, రాజేశ్వరి, ఏ.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని మరింత పెంపొందించిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ని ఎండీ రామకృష్ణ ని కలిసిన జిడిసిసి ఛైర్మన్

ప్రజలకి చేరువ

పట్టణం ఎన్టీఆర్ సహకార భవన్ నందు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ని ఎండీ రామకృష్ణ ని జీడిసిసి బ్యాంకు ఛైర్మన్ మ్మన మల్లికార్జునరావు సీఈఓ ఫణి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు



భాకాంక్షలు తెలిపారు ..

# వంద అడుగుల జాతీయ జెండాను ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు

ప్రజలకి చేరువ

సత్తెనపల్లి పట్టణం తాలూకా బస్టాండ్ వద్ద 18లక్షల 40,000వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను ప్రారంభించిన విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న కూటమి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ రికార్డుల తారుమారు పై రైతుల ఫిర్యాదులు ఉ స్పందించిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి

ప్రజలకి చేరువ

శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురు రైతులు తమ భూ సంబంధిత సమస్యలను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. భూ రికార్డులు తారుమారు కావడం, సర్వేల్లో జరిగిన అవకతవకలను సరిచేయాలంటూ రైతులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాకపోవడం, మ్యూటేషన్ పూర్తైనప్పటికీ పాస్ పుస్తకాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని



వాపోయారు. రీ సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ పక్కాగా భూ రికార్డులు రూపొందించాలని కోరారు. సమస్యలపై స్పందించిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యలను ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. జెసీ లాగిన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి, రైతుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించారు.

# హొటలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి - సిఐ కిరణ్

ప్రజలకి చేరువ

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హొటళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐ కిరణ్ తెలిపారు. ఏపీ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్సుమెంట్ 2013 సెక్షన్ 3 ప్రకారం సీసీ కెమెరాలు హొటల్లో ఏర్పాటు చేయాలని యాజమాన్లకు నోటీసులు అందించారు. ఏర్పాటు చేయకుంటే కటక్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



ప్రజలకి చేరువ

వెలేరుపాడు : ఏలూరు జిల్లా ఎస్ పి కే. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాను సారం, డి ఎస్ పి ఎం. వెంకటేశ్వరరావు సూచనలతో సి ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో మండలం లో ఎవరైనా కోడిపందాలు,కానీ, పేకాట కానీ గుండాట లాంటి చెడు ఆటలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకో బడును అని మండల స్థానిక ఎస్ ఐ పి. నవీన్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం రుద్రం కోట గ్రామమునకు విచ్చేసి యువత చెడు మార్గాలకు వెళ్ళకూడదు అని, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, తద్వారా మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. గంజాయి , డ్రగ్స్ కు దూరంగా ఉండాలని దానిని వాడటం వలన మనిషి ఒక సైకో లాగా తయారు అవుతాడు అని, గంజాయి ఎవరయినా అమ్మిన, సేవించిన మాకు తెలియ జెయ్యాలి అని తెలిపారు. అలాకాకుండా తెలిసి కూడా నాకు ఎందుకులే అని ఊరుకుంటే దాని ప్రభావం అంత వ్యాపించి అందరకు ప్రమాదం వొచ్చె పరిస్థితి ఉంటుంది అని అన్నారు. అందుకనే ఈ రానున్న సంక్రాంతి పండుగకు యువత చెడు మార్గాలకు వెళ్లకుండా ఈ నెల అనగా జనవరి 9,10 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్ కు వాలీబాల్ ఆడే యువత ఉంటే ముందుకు వొచ్చి పోలీస్ స్టేషన్ కు వొచ్చి వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతీ పంచాయతీకి రెండు టీమ్ ల చొప్పున తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గున్నారు.

# రాజీవ్ నగర్‌లో టిడ్కో గృహ సముదాయం పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజలకి చేరువ



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో (౧×ణజూ) గృహ సముదాయాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు సోమవారం క్షత్రస్థాయిలో పరిశీలించారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి గృహాలను సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఎమ్మెల్యే జారీ చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎక్కడా లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, వీలైనంత త్వరగా ఇళ్లను అందజేయాలని అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గృహాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించారు.ప్రతి పేదవాడికి నాణ్యమైన సొంత ఇల్లు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.


# రూ. 6,00,122ల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు, ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధికి సంబంధించిన రూ. 6,00,122ల విలువైన తొమ్మిది చెక్కులను సోమవారం లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. దరఖాస్తు చేసిన వెంటనే మానవతా దృక్పథంతో పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# జానపద నవయుగ మణికంఠ కోలాటం కోలాట కళా నృత్య వైతాళికుడు మణికంఠ గురువు







ప్రజలకి చేరువ

జగయ్యపేట పట్టణంలోని ఈరోజు జానపద నవయుగ మణికంఠ కోలాటం కోలాట కళా నృత్య వైతాళికుడు మణికంఠ గురువు ఆధ్వర్యంలో కోలాటం బృందాలు వర్ధిల్లుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామి వారి సేవలో పాల్గొంటూ వినూత్న ప్రదర్శనల్లో మణికంఠ కోలాటం కళాకారులు జగ్గయ్యపేట కోదాడ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జానపద కళలకు పూర్వవైభవనం తీసు కురావాలన్న సదాశయంతో ఉన్నత విద్యా వంతులు కళాభిమానులు కళాకారులు సంకల్పంతో చేస్తున్న ప్రయత్నాలు సఫలీ కృతమవుతున్నాయి ఆధ్యాత్మిక మానసిక ఉల్లాసంతో కళలకు పునరుత్తేజం తీసుకొస్తున్నారు జగ్గయ్యపేట కోదాడ సూర్యాపేట నందిగామ ఖమ్మం కొత్తగూడెం కేంద్రంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో మహిళా కోలాటంలో 188 బృందాలతో మణికంఠ కోలాటం ఏర్పాటు చేశారు మాస్టర్ మణికంఠ శిక్షణలో రాష్ట్రాల పరిసర ప్రాంతాలకు చెందిన కళాకారులు ఇందులో ఉన్నారు ముందు తరాలకు ఆదర్శంగా ఉంటూ వివిధ పండుగ పర్వదినం సందర్భంగా వినూత్నంగా ప్రదర్శించిన నీరాజనాలు ప్రశంసలతో జ్ఞాపికలను అవార్డు అందుకున్నారు ఆధ్యాత్మిక పుణ్యక్షత్రాల్లో అన్నమయ్య శివనామ గోవిందుని కీర్తనలతో ఆకట్టుకునేవిధంగా కళాభిమానులను మెప్పిస్తున్నారు తితిదే ఆలయాల మెట్లోత్సవాల్లో ఆరాధన ఉత్సవాలలలో బ్రహ్మోత్సవాలలో ఆధ్యాత్మిక విశేషాలు సందర్భంగా బృందంలోని మహిళలు వెళ్లి కోలాటం ప్రదర్శనలతో రాణిస్తున్నారు మణికంఠ కోలాటం వర్ధిల్లుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామి వారి సేవలో ఏకరూప వస్త్రధారణతోపాటు చక్కగా ప్రదర్శించారు జగడపు చనువుల జాజర గోవిందా నామాలు తో అదివో అల్లదివో పల్లవి చరణంలో కోలాట కర్రలతో వివిధ భంగిమల అభి నయంతో అభినయిచడంతో కళాభిమానులు హర్షధ్వనులతో ప్రత్యేక గుర్తింపు ఆనందదాయకం జ్యోతి టీచర్ కోలాటం అనేది ఆరోగ్యానికి చాలా మంచిది ఆట చక్కగా ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తారు ఈ కళా ముందుతరాలకు అందించిన విధంగా మరుగున పడిపోతున్న కళలను అందించేందుకు కృషి చేస్తున్న శ్రీ మణికంఠ నవయుగ కోలాటం గురువు ప్రత్యేక ధన్యవాదాలు ముఖ్యంగా కోలాటం ఆడుతుంటే చాలా సంతోషంగా ఉంటుంది ప్రస్తుతం ఈ రోజుల్లో టీవీ సెల్ ఫోన్ మీడియా ఎక్కువ ఉన్న తరుణంలో శారీరక వ్యాయామం కోసం ఈ కోలాటం చేయాలని ఉపయోగపడుతుంది మేమందరం ఒక బ్యాచ్ గా ఏర్పడి కోలాటం నేర్చుకొని తిరుపతి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కోలాటం ప్రదర్శన చేయడం జరిగింది చాలా సంతోషంగా హ్యాపీగా ఫీల్ అయ్యాం నా పేరు చంద్రకళ కోలాటం అనేది ఒక తెలుగు సాంప్రదాయ జానపద నృత్యం కోలా అంటే కర్ర ఆటం అంటే ఆట నృత్యం కోలాటం వలన శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎన్నో లాభాలు ఉన్నాయి 1ఇది శరీరానికి మంచి వ్యాయామం కాళ్లు చేతులు నడుము భాగాలు బలపడతాయి రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యంగానూ బరువు తగ్గి యవ్వనంగానూ కనిపిస్తారు 2 మానసికంగా ఒత్తిడిని తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతుంది ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఆనందం, ఉత్సాహం పెరుగుతాయి 3 స్నేహ బంధాలు ఏర్పడతాయి బృంద భావన పెరుగుతుంది బృందం లో పనిచేయడం వలన సహకారం ఐక్యత పెరుగుతాయి పిల్లలు పెద్దలు కలిసి ఆడటం వలన తరాల మధ్య అనుబంధం పెరుగుతుంది. పెద్దలు చేసే మంచి పనులను పిల్లలు గమనించడం అనుకరించడం వలన మంచి పౌరులుగా తయారవుతారు 4 గ్రామంలో జరిగే పండుగలు వేడుకలు ఉత్సవాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను తరువాతి తరాల వారికి అందించుటకు దోహదపడుతుంది. 5. కుల మత భేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉంచుటకు కోలాటం ఎంతో దోహదపడుతుంది నా పేరు రాధిక అశోక్ రావు కోలాటం అనేది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ రాష్ట్రాలకు చెందిన ఆటగా మొదలై క్రమంగా మన దక్షణ భారతదేశమంతటా ఎంతో ప్రసిద్ధి చెందింది

నేను ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో జరిగే కోలాటం క్లాసులో రెండవ బ్యాచ్‌లో చేరాను మొదటి బ్యాచ్ మిస్ అయ్యానని మొదట చాలా బాధపడ్డాను కానీ నా కోసం సార్ ప్రత్యేకంగా కొత్త బ్యాచ్ ప్రారంభించి ఈ కోలాటం నేర్పించారు. అందుకు సార్‌కి నా ప్రత్యేక కృతజ్ఞతలు కోలాటం అనేది ఎంతో ఓపికతో ఏకాగ్రతతో ఆడే ఆట ఇందులో ప్రతి కొప్పు ఎంతో ఆసక్తికరంగా ఆనందంగా ఉంటుంది. నాకు అత్యంత ఇష్టమైన కొప్పులు వర కత్తెర మరియు జడ కొప్పు వీటిని మేము ఎంతో చక్కగా నేర్చుకున్నాము.రోజూ గడిపే ఆ 2 గంటల సమయం ఎలా గడిచిపోయేదో అసలు తెలిసేది కాదు. ఇది శారీరక దృఢత్వానికి (బాడీ ఫిట్నెస్) మాత్రమే కాకుండా స్నేహితులందరితో కలిసి ఆడటం సార్ చెప్పే ఎన్నో కొత్త విషయాలు నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి ఇప్పుడు ఈ కోలాటం క్లాసులు పూర్తవుతున్నాయంటే ఏదో కోల్పోతున్నాననే భావన కలుగుతోంది ఏది ఏమైనా సార్ మీకు పేరుపేరునా నా ధన్యవాదాలు ఈ కోలాటం కళ విజయవంతంగా ముందుకు సాగాలని శ్రీ మణికంఠ కోలాటం బృందాలు మరెన్నో విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను జై శ్రీ మణికంఠ కోలాటం జయహో శ్రీ మణికంఠ కోలాటం నా పేరు సునీతా శీనీవాస్ కోలాటంతో ఆయుషు ఆరోగ్యం మేము శ్రీ రామాంజనేయ కోలాట భజన బృందంలో మణికంఠ సైదులు మాస్టర్ ఆధ్వర్యంలో కోలాటం నేర్చుకోవడం జరిగింది. ఇందులో మాకు మంచి వ్యాయామం ఉల్లాసం సంతోషం కలిగింది అందరి కలయిక వల్ల మేము మా యొక్క ఆరోగ్యము చాలా చక్కగా హుషారుగా ఉండగలుగుతున్నాము

ఈ కోలాట ప్రదర్శన మాకు మంచి ఆరోగ్యంతో పాటుగా మా యొక్క ఆయుష్షను కూడా పెంచిందని మేము భావిస్తున్నాను మేము ఇంత చక్కగా ఉండటానికి కోలాటమే అని మేము అనుకుంటున్నాము ఈ కోలాటం వలన మేము అందరం కలిసి సంతోషంగా ఉల్లాసంగా మా యొక్క రోజువారి జీవితాన్ని గడుపుతున్నాము ఇప్పుడు మేము ఏ పని చేసినా ఎంత దూరం నడిచిన మాకు అలసట అనేది తెలియదు దీనికి కారణంకోలాటం మీరందరూ కూడా కోలాటం నేర్చుకొని మన యొక్క సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుచున్నాము

# ఎంజీఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

– సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి హామీ



ప్రజలకి చేరువ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఐఎన్‌టీయూసీ 3194 ఎంజీఎం బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించిన 2026 నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ అతిథిగా హాజరై డా. హరీష్ చంద్రారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ఎంజీఎం ఆసుపత్రిలో 300 ఓసీస్ కింద పనిచేస్తున్న 127 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత ఫైల్ జిల్లా కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉందని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ రేడియోగ్రాఫర్ వేణుగోపాల్ దాస్‌కు 'డే డ్యూటీ' కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన డా. హరీష్ చంద్రారెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవోలు, ఐఎన్‌టీయూసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు



ప్రజలకి చేరువ

ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప దీక్షదారులకు భిక్ష కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వాములకు,అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.దీక్షదారులు సాంప్రదాయబద్ధంగా కూర్చొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సుల తో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు. భిక్ష కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, ఉప సర్పంచ్ భాష బోయిన పైడిద్ద, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ప్రముఖ న్యాయవాది టింగిల్కారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తణుగల సందీప్ , భయ్యా కుమారస్వామి, కోల రమేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అయ్యప్పఉవెంకటేశ్వర స్వామి దీక్షదారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.